# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 301, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 13- జనవరి - 2025


## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్...
# ముగ్గురు నక్సల్స్ మృత్యువాత



- బీజాపూర్‌లో భద్రతా బలగాలు,
- మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనా స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు,
- పేలుడు పదార్థాలు గుర్తింపు
- ఇంకా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

## భారత గణతంత్ర వేడుకలకు
## ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు..!



న్యూఢిల్లీ : : మరో రెండు వారాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించుకునేందుకు భారత్ సిద్ధమవుతోంది. జనవరి 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరుకానున్నట్లు తెలుస్తోంది. భారత్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. రిపబ్లిక్ డే వేడుకల ముఖ్య అతిథికి సంబంధించి ఎప్పుడైనా కొన్ని నెలల ముందే ప్రకటన వెలువడేది. కానీ ఈసారి మాత్రం ఇంకా ప్రకటన రాలేదు.

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్



- ఓ స్థల వివాదంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- వెంకటేశ్, రానా, తదితరులపై కేసు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు

## పీ4 విధానంపై ఈ సంక్రాంతికి
# తొలి అడుగు పడాలి: సీఎం చంద్రబాబు ప్రకటన
### ప్రతి ఒక్కరి సంకల్పంతో జీరో పావర్టీ- పీ4 విధానం



- మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి...
- ఆయన తన మానస పుత్రిక వంటి పీ4 (పబ్లిక్ -ప్రైవేట్- పీపుల్-పార్టనర్ షిప్) విధానాన్ని మరోసారి ప్రస్తావించారు
- సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం
- పది సూత్రాలతో స్వర్ణాంధ్ర -2047 విజన్ ను ఆవిష్కరించాం
- ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం
- పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్దంగా ఉన్నాం

*నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు.*

అమరావతి : జీరో పావర్టీ విధానంపై తన ఆలోచనలు, అభిప్రాయాలు చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన మానస పుత్రిక వంటి పీ4 (పబ్లిక్ -ప్రైవేట్- పీపుల్-పార్టనర్ షిప్) విధానాన్ని మరోసారి ప్రస్తావించారు. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుందని తెలిపారు. మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి... అప్పుడే నిజమైన పండుగ అంటూ వ్యాఖ్యానించారు. జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానంలో భాగస్వాములు అవ్వాలని మిగతా..2లో

## సమసమాజ స్థాపనలో యువశక్తి భాగస్వామి కావాలి : చంద్రబాబు



2లో

- యువశక్తి భాగస్వామి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు పిలుపునిచ్చారు
- యువజ దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ యువతకు శుభాకాంక్షలు తెలిపారు
- మీరు లక్ష్యాలను నిర్దేశించుకోండి. వాటిని చేరుకునేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## ఈ నెల 27న రాష్ట్రానికి ఖర్గే, రాహుల్



- సంవిధాన్ బచావో కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ
- జనవరి నెలాఖరుకల్లా కార్పొరేషన్ పదవుల భర్తీ
- విలేకరులతో ఇష్టాగోష్టిలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

## హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లు... తొలి ప్రాధాన్యం ఎవరికో చెప్పిన మంత్రి పొన్నం



2లో

- ప్రతి నిరుపేదకూ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి
- స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ
- కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన

హైదరాబాద్ : హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ మిగతా..2లో

# అవసరం ఉన్న చోట విపక్ష నేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి
### కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుంది

- మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- తాను ఎవరి సలహాలైనా స్వీకరిస్తానన్న సీఎం
- తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టీకరణ



హైదరాబాద్ : మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పుస్తకా విష్క రణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం అనుకుంటే తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పలు రాష్ట్రాల్లో అధికార, విపక్షాలు అని తేడా లేకుం డా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయని అన్నారు. తనకు ఎటువంటి భేషజాలు ఉండవని, ఎవరి నుంచైనా సలహాలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యా సాగర్ రావు వంటి వ్యక్తుల అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా పాటుపడుతున్నామని అన్నారు. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదని... ప్రపంచ నగరాలతో అని తమ వైఖరిని చాటిచెప్పారు. కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుందని... మెట్రో, ఆర్ఆర్ఆర్ అంశాల్లో సహకారం అందించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని రేవంత్ వెల్లడించారు.

## ఢిల్లీలో బీజేపీ గెలిస్తే జరిగేది అదే.. : జోస్యం చెప్పిన అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో మరికొన్ని రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. డిసెంబర్ 7వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. ఫిబ్రవరి 5వ తేదీనే పోలింగ్ కూడా నిర్వహించబోతున్నారు. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలు అన్నీ పెద్ద ఎత్తున హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో ఉన్నారు. మరోవైపు ఇతర పార్టీలను తక్కువ చేసేందుకు ఒకరిపై ఒకరు విపరీతమైన నేరారోపణలు చేసుకుంటున్నారు. తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ ఎన్నికల్లో గెలిస్తే ఢిల్లీలో జరగబోయేది అదే అంటూ జోస్యం చెప్పారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

## 'నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా..' - ప్రధాని మోదీ

- జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోనామార్గ్‌లో ప్రధాని మోదీ పర్యటనకు సంబం ధించిన ఏర్పాట్లను సమీక్షించారు
- టర్నెల్ ప్రారంభోత్సవం తర్వాత, సోనామార్గ్ ఏడాది పొడవునా పర్యాటకం కోసం తెరిచి ఉంటుంది
- ప్రధాని పర్యవేక్షణలో కాశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు
- సొరంగం దగ్గర బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు చేశామని, ప్రధానమంత్రి భద్రతా బృందం తన నిఘాలో తీసుకుంది
- ప్రధాని మోదీ ఇలా వ్రాశారు, 'నేను సోన్‌మార్గ్‌కు వెళ్లడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను



2లో

న్యూఢిల్లీ : శ్రీనగర్-లడఖ్ జాతీయ రహదారి ప్రాజెక్టులో భాగంగా సోన్‌మార్గ్‌లోని జెడ్-మోర్ టన్నెల్‌ను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం కాశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆయన రాక కోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

## కూటమి సర్కార్ కి
# రిటైర్మెంట్ గండం ?




అమరావతి : ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది అన్నది తెలిసిందే. ప్రతీ మంగళవారం రిజర్వ్ బ్యాంక్ కి వెళ్ళి సెక్యూరిటీ బాండ్లను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చుకునే పరిస్థితి ఉంది. గడచిన ఏడు నెలలుగా ఇదే జరుగుతోంది.

## తెలంగాణలో బీర్ల ధరల పెంపు, కొత్త బ్రాండ్లు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు




హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శనివారం (జనవరి 11న) రోజున ఎక్సైజ్ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపేస్తున్నట్టు యునైటెడ్ బ్రూవరీస్ ప్రకటించగా.. రాష్ట్రంలో బీర్ల ధరల పెంపు, కొత్త బ్రాండ్లకు అనుమతి విషయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు సంబంధిత అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. దీంతో.. త్వరలోనే రాష్ట్రంలో కొత్త బ్రాండ్లతో పాటు ధరలు కూడా పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## సంక్రాంతి సోయగం.. ముగ్గులతో ఆరంభం.. భోగి మంటలతో తేజోమయం





రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : భోగభాగ్యాల భోగి పండుగను మండలంలో ప్రజలు ఉత్సాహంగా జరుపుకోనున్నారు.సోమవారం ఆరుద్ర నక్షత్రం భోగి విశేషమైనది కావడంతో నేటి సంక్రాంతి మరింత శోభను సంతరించుకుంది. దక్షిణాయనంలో పడిన కష్టాలు,బాధలు తొలగిపోవాలంటూ అగ్ని దేవుడికి భోగిమంట సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను ప్రసాదించాలని కోరుకోవడమన్న పరమార్థమే భోగి పండుగ విశిష్టత. తెల్లవారుజాముననే మంగళ స్నానాలాచరించి సంప్రదాయబద్ధంగా ఇళ్ళ లోగిళ్ళ ముందు భోగి మంటలు వేయనున్నారు.ఏడాదంతా భోగభాగ్యాలు అందించాలని కోరుకుంటూ వేసిన భోగి మంటల చుట్టూ చేరి పిల్లలు,పెద్దలు సందడి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. తెల్లవారుజామున హరిదాసుల సంకీర్తనలు,గంగిరెద్దుల ఆటలు, యువతులు ఇంటి ముందు రంగవల్లుల తీర్చిదిద్దుటతో పల్లెల్లో పండుగ కోలాహలం మొదలైంది.ఇళ్ళ ముందు మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అందంగా అలంకరిస్తుండటంతో సంక్రాంతి శోభ వెల్లివిరుస్తోంది.ఇంటింటా వాకిట్లో ముగ్గులతో, పట్నం నుంచి వచ్చిన బంధుమిత్రుల ఆగమనంతో లోగిళ్ళు కళకళలాడుతున్నాయి .భోగి రోజున ప్రత్యేక ఘట్టమైన భోగి పండ్ల పేరంటంలో భాగంగా చిన్నారుల తలపై రేగుపళ్ళు,పువ్వులు పోసి దీవించి పెద్దలు మురిసేందుకు తాపత్రయపడుతున్నారు..అలాగే పండుగ వేళ సంప్రదాయ వస్త్రాలంకరణలో ఆడపడుచులు మెరియనున్నారు.ఇప్పటికే పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.కాగా భోగి రోజున రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని పురాణ పండితుల ఉవాచ మేరకు స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం, సుబ్బన్న తోటలోని వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు సత్రశాల ఆలయంలో గోదా కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. వేదమంత్రోశ్చారణలు,మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా జరిగే గోదాదేవి పరిణయ కార్యక్రమాన్ని భక్తులు కనులారా వీక్షించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి.



## మంతనాలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మాగుంట రాఘవరెడ్డి



దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా పెద్దోర్నాల మండలం పెద్ద దోర్నాల మండలంలో నల్లమల అడవి ప్రాంతంలో వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవం మంతనాలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మాగుంట రాఘవరెడ్డి. ఆదివారం రోజు బాగుంట రాఘవరెడ్డి మంతనాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మల్లికార్జున్ రెడ్డి, అలాగే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంబటి వీరారెడ్డి, మాగుంట రాఘవరెడ్డిని, పూల మాలలతో శాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బట్టు విద్యాసంస్థల అధినేత బట్టు రమణారెడ్డి, మరియు దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇరకసాని దేవయ్య ,చంటి, మరియు దోర్నాల మండల కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## భోగి శుభాకాంక్షలు తెలిపిన బుర్రా మధుసూదన్ యాదవ్



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): భోగ భాగ్యాలను ఇచ్చే భోగి భూమికి సంపద, శ్రేయస్సు ఆనందాన్ని తెచ్చే పండగ భోగి పండుగ అని, రైతు వ్యవసాయ పరికరాలు నాగలిని పూజించే భోగి పండుగ శుభాకాంక్షలు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. భోగి సంప్రదాయం ప్రకారం తెలుగు ప్రజలు ఇళ్లలోగిళ్ళలను శుభ్రపరచుకొని మామిడి ఆకులు,బంతిపూలతో కొత్త వస్తువులతో అలంకరించుకుంటారు. పాత వస్తువులను భోగిమంటకు సమర్పించి కొత్త శకాన్ని ప్రారంభిస్తారు. భోగి వెలుగులు భోగభాగ్యాలు ప్రతి ఇంటిలో నిండాలని బుర్రా మధుసూదన్ యాదవ్ ఈ ప్రకటనలో ఆకాంక్షించారు.




## 108 ఉద్యోగుల సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### జీతం పెంపుదల చేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన 108 సిబ్బంది



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంతంలో ఈరోజు అనగా ఆదివారం 108 ఉద్యోగుల జీతం పెంపుదల పై సిబ్బంది అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా 108 సిబ్బంది ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 108 సిబ్బంది సేవలు మరువలేనివి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగిన వారికి ప్రథమ చికిత్స అందించి వారిని ప్రాణాలను




కాపాడటం, సకాలంలో ఆసుపత్రిలో చేర్పించటమే కర్తవ్యం గా పనిచేస్తారని ఎమ్మెల్యే తెలిపారు.108 సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు మంచి చేసేలా పని చేయాలని సిబ్బందికి సూచించారు.ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా మరో 190 108 వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయం కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వంలో 108 సిబ్బంది తమ కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచాలని పలుమార్లు ఆందోళన చేసిన పట్టించుకోలేదని, కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార హామీలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు108 సిబ్బందికి ?4,000 జీతాన్ని పెంచిందని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ సందర్భంగా 108 ఉద్యోగులు మాట్లాడుతూ మా కష్టాన్ని గుర్తించిన మాకు ?4,000 జీతాన్ని పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు సిబ్బంది ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆర్థిక భరోసాతో మరింత ఉత్సాహంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చేస్తామని సిబ్బంది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ఇంద్రాణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, హాస్పిటల్ కమిటీ మెంబర్ గడ్డం మాలకొండయ్య, భూషయ్య, శిగా తిరుపాలు, చిలకపాటి మధు, షేక్ రఫీ, చీదేళ్ల వేణుగోపాల్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుఈ సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో, పాడిపంటలతో, సిరి సంపదలతో తులతూగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సంక్రాంతి పండగ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాల నడుమ జరుపుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

## చుంచు కొండయ్య మోరబోయిన నరసింహారావు





ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): మన సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు లు అన్నారు. సంక్రాంతి పండుగ అంటే భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులు, గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు గొబ్బెమ్మలు ఇలా అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి. మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మలను కలిసిన వైసిపి పార్టీ మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని పెండేకల్ గ్రామానికి చెందిన వైయస్సార్సీపి మండల అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డిను, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అట్లా గోపాల్ రెడ్డి కు గత రెండు రోజుల క్రితం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్ష పదవి రావడం జరిగింది. దీంతో అట్లా గోపాల్ రెడ్డి స్థానిక మండల వైసీపీ నాయకులు తో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అట్లా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారం లో లేకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ముందుండాలని తమకు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ లు తెలియజేశారని, అందువల్ల టిడిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వైఎస్ఆర్సిపి తరపున పోరాటాలు చేసినందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రాంపల్లి నాగభూషణ్ రెడ్డి, రామ్ కొండ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు బసిరెడ్డి, దివాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పౌర్ణమి సాగర హారతి




చీరాల, (శుభోదయం న్యూస్):చీరాల ఓడరేవు నందు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా సముద్రం ఒడ్డున సోమవారం జనవరి 13వ తారీఖున పౌర్ణమి సాగర హారతి కార్యక్రమంలోసామంత్రం 4 గంటలకు భజన కార్యక్రమం,5 గంటలకు పంచ అమృతాలతో స్పటిక లింగానికి అభిషేకం.6 గంటలకు సాగర హరతి జరుగుతుందనిప్రతి ఒక్కరూ పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి ,శివానుగ్రహం పొంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హిందూ చైతన్య వేదిక చీరాల నియోజకవర్గ ప్రముఖ డాక్టర్ తాడివలస దేవరాజు తెలిపేరు. హిందూ చైతన్య వేదిక రాష్ట్ర సంయోజక్ వెంగళ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని బాపట్ల జిల్లా సాహసంయోజక్ బండారు జ్వాల నరసింహ రావు తెలిపారు.

## కప్పరాళ్ళతిప్పతెలుగుబాప్టిస్ట్ చర్చిలో "నవోదయం 2.0"







బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా ప్రొహిబిషన్ మరియుఎక్సైజ్ శాఖఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బోగోలుమండలం కప్పరాళ్లతిప్పలోని తెలుగుబాప్టిస్ట్ చర్చిఆవరణలో ఆదివారంఎక్సైజ్ అధికారులునవోదయం 2.0లోభాగంగా,సంపూర్ణసారా రహితసమాజస్థాపనపై అవగాహనాసదస్సు నిర్వహించినట్లు,కావలిఎక్సైజ్ సిఐ. ఎస్.శ్రీనివాసులుఒక ప్రకటనలోతెలిపాడు. నాటుసారాతయారీ, అక్రమరవాణా, నాటుసారా తాగడంవలనజరిగేఅనర్థాల గురించిగ్రామస్తులకు వివరించామన్నారు. పై కార్యక్రమంలోనెల్లూరుఅసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జె.రమేష్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జగదీష్ రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.పి కిషోర్, నెల్లూరు.2సిఐ పి.లక్ష్మీప్రసన్న కలిగిరిసిఐ. జలీల్ ఖాన్ వారి సిబ్బంది, చర్చినిర్వాహకులు ఆకులడేవిడ్ పాల్, మేకలసాల్మన్ రాజు, ఆవులనాగేశ్వరరావు గ్రామ మహిళలుతదితరులు పాల్గొన్నారు.



## ఏళ్ల తర్వాత కలిసి.. జ్ఞాపకాలతో మురిసి




రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండలంలోని తుమృకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఒకరినొకరు కలుసుకుని సందడి చేశారు. 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ఆత్మీయంగా పలకరించుకుంటూ తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని పాఠశాలలోని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుని ఆనందంగా గడిపారు. అప్పట్లో విద్యాబుద్ధులు నేర్పి తమ ఉన్నతికి తోడ్పడిన ఉపాధ్యాయులు సాయిబాబా, దుర్గా సౌజన్య, చక్రపాణి, జాన్, ఈశ్వరయ్యలతో ప్రసాద్ మాస్టర్ ని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి తోడ్పాటు అందించిన పూర్వ విద్యార్థులు ఎం కృష్ణమూర్తి, అబ్దుల్ సలీం, పోట్ల శైలజ, రవీంద్ర యాదవ్, రామకృష్ణ, సైసా వలీలను పలువురు అభినందించారు.



## మూడవసారి కన్వీనర్ గా"మద్దిబోయిన"



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలుమండలంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీమండలకన్వీనర్ గావరుసగామూడవసారి మద్దిబోయినవీరరఘును ఎంపికచేసినట్లు ఆపార్టీఅధిష్టానంఆదివారంఒక





ప్రకటనవిడుదలచేసింది. కన్వీనర్ గారఘునునియమించడంతో పలువురుపార్టీపెద్దలుఆయనకు అభినందనలుతెలిపారు. తన మీదనమ్మకంతోతనకుబాధ్యతలు అప్పగించిన తమపార్టీఅధినేత జగన్మోహన్ రెడ్డికి, కావలిమాజీ శాసనసభ్యుడురామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి, జిల్లాపార్టీపెద్దలకు రఘు కృతజ్ఞతలుతెలిపాడు.

## స్వామి వివేకానంద బోధనలే దేశానికి శ్రీరామరక్ష శాసనసభ్యులు కృష్ణారెడ్డి....



కావలి: (శుభోదయం న్యూస్) :సమాజంలోస్వామివివేకానంద బోధనలుదేశానికిశ్రీరామరక్షఅని, యువతకుస్ఫూర్తిదాయకమని కావలిశాసనసభ్యులుదగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపినారు. కావలిపట్టణంలోనిఆర్టీసీ కూడలిలో స్వామివివేకానంద జయంతివేడుకలనుఆదివారం ఘనంగానిర్వహించినారు. శాసనసభ్యులుకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉక్కునరాలు ఇనుపకండరాలుకలిగిన ఆరోగ్యవంతమైనయువత వజ్ర సంకల్పంతోముందుకుపోవాలనివివేకానందప్రభోడించాడని, వ్యసనాలులేనియువతస్వామి వివేకానందునిస్ఫూర్తిగాతీసుకొని సమాజంలోఎదగాలని కోరాడు. అనతరంవివేకనందుని విగ్రహానికిపూలమాలతో నివాళులర్పించారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులునారా మాలకొండనాయుడు మాట్లాడుతూ అమెరికాలోని చికాగోనగరంలోనిర్వహించిన సర్వమతసమ్మేళనంలో స్వామి వివేకానందుడుఇచ్చిన స్ఫూర్తిదాయకమైనసందేశం ప్రపంచదేశాలకుఆదర్శమైనదని తెలిపారు. పైకార్యక్రమంలో వివేకానందచారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బొచ్చువీరాస్వామి, చెన్నావెంకటరామయ్య,మద్దెల నరసింహులు, సహాయకార్యదర్శి ఎం.మాలకొండరెడ్డి, కమిటీ సభ్యులు టంగుటూరిప్రకాష్ రావు, శ్రీహరి,పొట్లూరిశ్రీనివాసులు, తెలుగుదేశంపార్టీనాయకులు నాయుడురాంప్రసాద్, బిజెపి రాష్ట్రనాయకులు కందుకూరు సత్యనారాయణ, తోట వెంకటేశ్వర్లు, అన్నదాతమణి,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండే ఉప్పర్ల పల్లెలో మౌలాలి స్వామి ఉరుసు....

### 16న రాతిదూలం లాగుడు పోటీలు



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే ఉప్పర్ల పల్లె గ్రామంలో ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు మౌలాలి స్వామి ఉరుసు నిర్వహించడం జరుగుతుంది. సోమవారం మౌలాలి స్వామి గంధం, మంగళవారం ఉరుసు, బుధవారం జియారత్, గురువారం రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే మౌలాలి స్వామి ఉరుసుకు సంబంధించిన ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేయడం జరిగింది. అలాగే గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి గ్రామంలో పారిశుధ్య సమస్య త్రాగునీటి సమస్య విద్యుత్ దీపాలు సమస్య తలెత్తుకుండా ఏర్పాట్లు చేశారు. అలాగే 16వ తేదీ గురువారం రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో మొదటి విజేతైన వృషభ యజమానులకు రూ 30 వేలు నగదు ను స్థానిక పోస్టుమాస్టర్ అప్ప వెంకటేష్ కుమారుడు అప్ప జగన్మోహన్ రాయల్ , రెండవ విజేతకు రూ 20 వేలు ను పి. మనోహర్, కే. రంగముని వి. లాల్ స్వామి చిన్న జొన్నగిరి హనుమన్న లు, మూడో బహుమతి రూ 15 వేలు ను చిప్పగిరి వి. మహేష్ లు , నాలుగో బహుమతి రూ 10 వేలు ను ట్రాక్టర్ షేక్ హుస్సేన్ పీరా లు ఐదో బహుమతి రూ 5 వేలు ను జిగ్నే ప్రియాంక అందివ్వడం జరుగుతుంది. ఈ పోటీలలో కేవలం దేశపు ఎద్దులు మాత్రమే పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. కావున ఆసక్తిగల వృషభ యజమానులు ఈ పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.



## మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ ముల్లంగి శ్రీనివాసులు, వైసీపీ యువ నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం తోటల చెరువుపల్లి వైసీపీ యువ నాయకులు ముల్లంగి శ్రీనివాసులు అన్నారు. సంక్రాంతి పండుగ అంటే భోగి భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులు, పిండి వంటలు, గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు ఇలా అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని ఆయన సూచించారు.

## మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ ఆకుపాటి వెంకటేష్(ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు)



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్): మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కనిగిరి నియోజకవర్గం పామూరు టీడీపీ యువ నాయకులు ముల్లంగి శ్రీనివాసులు అన్నారు. సంక్రాంతి పండుగ అంటే భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులు, పిండి వంటలు, గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు ఇలా అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని ఆయన సూచించారు.

## పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మెంటా, కొండిశెట్టి, బండ్ల



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కనిగిరి నియోజకవర్గం పామూరు టీడీపీ యువ నాయకులు ఫైర్ బ్రాండ్ మెంట నరసింహారావు, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, టిడిపి నాయకులు బండ్ల నారాయణ లు అన్నారు. సంక్రాంతి పండుగ అంటే భోగి భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులు, పిండి వంటలు, గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు ఇలా అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని వారు సూచించారు.

## ఒంగోలు గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు





ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఒంగోలు గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గద్దలగుంట రామాలయం వద్ద సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక మహిళలకు ఆదివారం సాయంత్రం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలలో గెలుపొందిన మహిళలు ప్రథమ బహుమతి సౌమ్య ద్వితీయ బహుమతి లీలావతి తృతీయ బహుమతి పి సుబ్బలక్ష్మి బహుమతులు గెల్చుకున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయతగా పీ కృష్ణకుమారి డి శాంతి కుమారి గద్దలగుంట గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాసరావు న్యాయవాది చిట్ట వెంకటేశ్వర్లు ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన యారవ, బొల్లా



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కనిగిరి ఏం సి చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లు అన్నారు. సంక్రాంతి పండుగ అంటే భోగి భోగి మంటలు, హరిదాసులు, గంగిరెద్దులు, పిండి వంటలు, గాలిపటాలు, రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు ఇలా అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని వారు సూచించారు.

## కనిగిరి నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు - కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ రావు, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ముందుగా వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు..సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని,పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## మల్లెల వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న దద్దాల మంజు భార్గవి



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు, (శుభోదయం న్యూస్):హనుమంతునిపాడు మండలం వేములపాడు పంచాయతీకి చెందిన మల్లెల గాంధి,హెప్సీబా గార్ల కుమార్తే మల్లెల అర్పిత పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి సతీమణి దద్దాల మంజు భార్గవి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ నారాయణ స్వామి, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,ఎంపీటీసీ రాజు,సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గుంటక రమణారెడ్డి,వైస్ సర్పంచ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ చక్కా రామకృష్ణ,సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసరెడ్డి,శ్యామల సాంబిరెడ్డి, మండల ఎస్సీ నాయకులు వేసుపోగు గురుప్రసాద్,కస్తాల బాలాజీ, బిసి నాయకులు గుంటకల పెద్దన్న,కలికాయ నారాయణ,బూతపాటి దేవయ్య, మల్లెల వెలుగొండయ్య, మాలపాటి రామిరెడ్డి, రాయ వెంకటరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,గుంటగాని రామయ్య,నాగమణి, తిరుపతమ్మ,మౌలాలి, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి ఆర్థిక సాయం అందజేసిన దద్దాల, చిట్యాల వెలుగొండారెడ్డి



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు హెచ్ఎంపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల వెలుగొండ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి గారు పలువురికి ఆర్థిక సహాయం చేయడం జరిగినది.దాసరపల్లిలో అనారోగ్యం తో బాధపడుతున్న,వై సర్పంచి పుస్తెల దేవ సహాయంకి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కొండారెడ్డి పల్లెలో ఇటీవల మరణించిన పుస్తెలవెలుగొండయ్య గారి కుటుంబ సభ్యులకు 10000 వేలు సహాయం మారెళ్ళ వారి పల్లెలో షుగర్ తో డయాలసిస్తో బాధపడుతున్న దారా నాగరాజుని పరామర్శించి 15 వేలు రూపాయలు, గాయంవారిపల్లెలో ఇటీవల మరణించిన పాస్టర్ డేవిడ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 ఆర్థిక సహాయం చేయడం జరిగినది.తదనంతరం పెద్ద గొల్లపల్లి గ్రామంలో జగనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో చిట్యాల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ ఎం పాడు మండల ప్రజలకు సేవ చేయాలనే తపనతో తన తాతగారైన చిట్యాల వెలుగొండ రెడ్డి పేరు మీద ట్రస్ట్ నెలకొల్పటం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఈ ట్రస్ట్ ద్వారా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, గాయం ఈశ్వరమ్మ మండల అధ్యక్షుడు ఎక్కంటి శ్రీనివాసరెడ్డి, భవనం కృష్ణారెడ్డి, గురు ప్రసాద్, ఆదినారాయణ రెడ్డి, నారాయణస్వామి, చిట్యాల నాగార్జున రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చిన్న, రాజు, పల్లప్రోలు శ్రీనివాసరెడ్డి, సాంబిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ ఆళ్ళ శివ, రాఘవ రెడ్డి, నరేందర్ రెడ్డి, కోలా గురవయ్య, నారాయణ, దేవి రెడ్డి వెంకటస్వామి రెడ్డి, బాలాజీ, దేవి రెడ్డి శంకర్ మరియు ఇతర నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల స్వయం ఉపాధి కి గోకులాలు.

## గ్రామీణ ఔత్సాహిక యువకులు సద్వినియోగం చేసుకోవాలి.



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- గ్రామరాజ్య సాధన, బడుగు వర్గాల అభివృద్ధి, స్వయం సాధికారిత, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎన్ డి ఎ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన గోకులాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మారిటైమ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ( సత్య) పిలుపు ఇచ్చారు. శనివారం కొండపి నియోజకవర్గం సింగరాయకొండ మండలం లో ఆయన జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గో కులాలను లబ్ధి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళా సాధికారిత తోపాటు స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పిస్తూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఆయన హితవు చెప్పారు. పాత సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో అయ్యప్ప నగర్, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల సమీపం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను దామచర్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి తోపాటు వెలుగు, ఉపాధి హామీ పథకం అమలు సిబ్బంది, ఎన్ డి ఎ భాగస్వామి తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వరికుంటపాడు మండల

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కోఆప్షన్ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్) : ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వరికుంటపాడు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాని భాష ఒక ప్రకటనలో తెలిపారు . సంక్రాంతి పండుగ అంటే పిండి వంటలు, భోగిమంటలు, రంగురంగుల రంగవల్లులు, గాలిపటాలు , హరిదాసులు, గంగిరెద్దులు అన్ని గుర్తుకు వస్తాయని అన్నారు . సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో సంతోషకరమైన వాతావరణంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఆయన సూచించారు

## ఆరోగ్య శాఖ మంత్రి కలిసిన బొందిమడుగుల గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్.....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని మండలం బొంది మడుగుల గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారు, స్వచ్ఛంద సేవ సంస్థ కన్వీనర్, టిడిపి నాయకులు ప్రతాప్ యాదవ్ ఆదివారము ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను పుట్టపర్తి జిల్లా ధర్మవరం లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు కూడా తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రతాప్ యాదవ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కోరినట్లు తెలుస్తుంది. ప్రస్తుత పరిస్థితులలో స్వచ్ఛంద సేవా ముందుకు తీసుకెళ్లాలని ఆయన మంత్రని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెలిగండ్లలో గోకులం షెడ్డు ఏర్పాటు.



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : వెలిగండ్ల మండలం వెలిగండ్ల లో ఉపాధి హామీ పథకం నిధులతో కారంపూడి వెంకటేశ్వర్లు గోకులం షెడ్ నిర్మించారు. ఈ సందర్భంగా వెలిగండ్ల




మండలం జడ్పీటీసీప్రకాశం జిల్లా జడ్పీటీసీ సంఘం అధ్యక్షులు గుంటక తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ వెలిగండ్ల మండలం ఏపీవో, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో మొదటి బహుమతి సొంతం చేసుకున్న చల్లా గోపి, సన్నెబోయిన కార్తీక్.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు సింగరాయకొండ ఏ.ఆర్. సి జి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఇండోర్ స్టేడియంలో బి శ్రీనివాస్,ఎన్. ఎల్.కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని,



మెరుగైన ఆత్మీయ విశ్వాసంతో పాటుగా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని అన్నారు.మొదటి బహుమతి చల్లా గోపి సన్నెబోయిన కార్తీక్, రెండవ బహుమతి కాళహస్తి క్రాంతికుమార్,ఎలిచర్ల రాజశేఖర్,మూడవ బహుమతిగా షేక్ రసూల్, శేషయ్య గెలుపొందారు. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా చల్లా అంకరాజు, చల్లా గోపి లు క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు.అదే విధంగా తాళ్లూరు రమేష్ టోర్నమెంట్ షటిల్స్ ను స్పాన్సర్ చేయగా,ప్రథమ బహుమతిగా నాగ శ్రీ వెంకట సుబ్బారావు 5000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 4000 రూపాయలు షేక్ మహబూబ్ బాషా మరియు 3000 రూపాయలను మూడో బహుమతిగా దగ్గుబాటి నాగుబాయి ప్రధానం చేశారు. తమకు సహకరించిన ఉపాధ్యాయులు వై రామచంద్రయ్యకు సన్మానం చేశారు. కార్యక్రమంలో హనుమంతరావు,న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, బి శ్రీను,సయ్యద్ జిలాని భాష,పి వెంకట్రావు, హనుమంతరావు పెరుగు శీను తదితరులు.

# లక్ష డప్పులు వేల గొంతులకు దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణ మద్దతు

### ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు, ఎస్సీలంటే 59 కులాలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్): ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును, ప్రతి ఒక్కరు స్వాగతించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ లు తెలిపారు. లక్ష డప్పులు వేల గొంతుకల సమావేశానికి దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని ఫోరం వ్యవస్థాపక



అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు బోయిన్ పల్లిలోని ఏర్పాటు చేసిన సమావేశానికి, ముఖ్య అతిథిగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర సీనియర్ జర్నలిస్ట్ వార్త రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు అని, ఎస్సీలంటే 59 కులాలు అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎవరి వాటా వారు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు - వేల గొంతుకల కార్యక్రమానికి దళిత జర్నలిస్టు ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిలు సాగర్, రఘురాజు, కార్యవర్గ సభ్యులు మూర్తి, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు







వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో గ్రామంలోని ఆడపడుచులందరికీ సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎలిమినేటి జంగారెడ్డి చేతుల మీదుగా మొదటి బహుమతి శ్రావణి కి 2016 ద్వితీయ బహుమతి మనీషా కి 1016 అందజేయడం జరిగింది.ఎలిమినేటి జంగారెడ్డి లలిత, ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి, చేతుల మీదుగా మూడు నుంచి ఆరు బహుమతుల వరకు ఒక్కొక్క విజేతకు ఒక చీర ఒక టిఫిన్ బాక్స్ ను,శ్యామల జ్యోతి, పి అనిత,ఆర్ సుష్మ,ఎం నవ్యలకు,బహుమతులుగా అందజేయడం జరిగింది.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఆడపడుచులు అందరికీ టిఫిన్ బాక్సులు బహుమతిగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వలిగొండలో శ్రీగోదదేవి రంగనాధ స్వామి కళ్యాణం



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరు అవుతారని ఆలయ చైర్మన్ కుంభం విద్య సాగర్ రెడ్డిఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళ్యాణ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## బీఆర్ఎస్ నాయకులు ముందస్తూ అరెస్ట్








మోత్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లామోత్కూర్ మండలం నుండి భువనగిరిలో నిన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడికి నిరసిస్తూ భువనగిరి ధర్నా కి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అక్రమం అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారుఈ కార్యక్రమంలో మధర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్అడ్డగూడూర్ మండల అధ్యక్షులుకొమ్మిడి ప్రభాకర్ రెడ్డిరైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లుమున్సిపల్ ప్రధాన కార్యదర్శిగజ్జి మల్లేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు పానుగుల్ల విష్ణుఅడ్డగూడూరు మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య బీఆర్ఎస్వి మోత్కూర్ మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్ బీఆర్ఎస్ నాయకులు పాశం విష్ణువర్ధన్ రావు,కూరెళ్ళ వీరపెద్దులు,మేకల జగన్,చుక్క అశోక్,అన్నందాసు విద్యాసాగర్. బందేల శ్రీను, బీఆర్ఎస్ పార్టీ సోషల్ కో - ఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్,తోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ భౌతికయంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన....

### దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట జిల్లా, (శుభోదయం న్యూస్): నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ నిన్న హఠాత్తుగా మరణించడం జరిగింది. ఈ రోజు నార్సింగ్ మండల కేంద్రంలో వారి స్వగృహం నందు ఆకుల శ్రీనివాస్ గౌడ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆకుల శ్రీనివాస్ గౌడ్ పార్థివ దేహ పై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి అంతిమ యాత్ర లో పాల్గొని అమర్ హే ఆకుల శ్రీనివాస్ అమర్ హే అమర్ హే నినాదాలతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సోదరుడిగా 25 సంవత్సరాల నుండి నాకు ఏళ్ల వేళలా తోడుగా ఉన్న ఆత్మీయుని కోల్పోవడం వ్యక్తిగతంగా నాకు, పార్టీకి తీరనిలోటని తెలిపారు. వారి మరణం నార్సింగ్ మండలం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు తీరని లోటని తెలిపారు.వారి కుటుంబానికి ఎప్పుడు తోడుగా ఉంటానని తెలిపారు. అంతిమ యాత్రలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, %రూజా% చైర్మన్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, అన్ని మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో డాక్ మహారాజ్ నందమూరి బాలకృష్ణ అభిమానుల హంగామా

### యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి




రామగుండం మండల రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్): గోదావరిఖని,12 జనవరి ఆదివారం రోజున నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమా విడుదల సందర్భంగా గోదావరిఖనిలోని రాజేష్ టాకీస్ లో ఆదివారం ఉదయం షో టైమ్ లో నందమూరి బాలకృష్ణ అభిమానులు అంబరాన్ని అంటేలా సంబరాలు చేశారు. ముందుగా బాలకృష్ణ గారి ఫ్లెక్సీకి పాలాభిషేకంచేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు, టపాసులు పేల్చుకుంటు, జై బాలయ్య నినాదాలతో థియేటర్ పరిసరాలు




మారుమోగేలా చేసారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. డాకుమహారాజు సినిమా విజయవంతం కావాలి అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జనగామ తిరుపతి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జనగామ తిరుపతి తో పాటు బాలకృష్ణ అభిమానులు మర్రి ప్రకాష్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, అంజని తిరుపతి, రామ్ శంకర్, విజ్జిగిరి శ్రీనివాస్, అబ్బాస్, రాజు, బొంతల కుమార్, బొంతల శంకర్, నాగరాజు ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## దేశంలో బలమైన విప్లవ కార్మికోద్యమాన్ని నిర్మిద్దాం.

### ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) భారతదేశంలో బలమైన విప్లవ కార్మికోద్యమాన్ని నిర్మించాలని ఆ వైపుగా విస్తరణ కై విప్లవ కార్మిక సంఘాల ఐక్యం కావాల్సిన అవసరం ఉందని కోరుతూ భావించి ఈ నెల 18 న కొత్తగూడెం లో కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐ ఎఫ్ టీ యు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, రాష్ట్ర నాయకులు ఈదునూరి రామకృష్ణ మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం,ఆర్థికవాద%శీ% పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశం లోని ఐ ఎఫ్ టీ యు లు విలీనంఅవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది.ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు గా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే ఈరోజుయూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు అన్నారు.ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారని వారన్నారు. మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, హక్కులకై కలబడే నాయకులను నిర్బంధిస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం బలోపేతం కావలసిన అవసరం ఉందని అందులో భాగంగానే ఈ దేశంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యమవుతున్నాయి.ఈ సందర్భంగా కొత్తగూడెంలో 18 న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలనికోరారు.ఈ సభ లో ముఖ్యవక్త లుగా ఐ ఎఫ్ టీ యు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు బి. ప్రదీప్,పి. ప్రసాద్, టి. శ్రీనివాస్ ఎం శ్రీనివాస్ ఆర్ జనార్ధన్ లు పాల్గొంటారని తెలిపారు.కార్మికులు కర్షకులు. మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు ఈ నరేష్, ఎం దుర్గయ్య, ఈ రాజేందర్,గుండేటి మల్లేశం, కొండ్ర మొగిలి, సిహెచ్ శేఖర్,పీ మొండయ్య, ఎస్ ప్రసాద్, ఐ సాంబయ్య, అన్వేష్, రాజన్న.తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ఐఎన్ కాలనీలో ముందస్తుగా ముగ్గుల పోటీలు

### అధిక సంఖ్యలో పాల్గొన ఎన్ఐఎన్ కాలనీ మహిళలు

### బహుమతులు అందజేసిన విశ్వం గుప్తా, మేకల శ్రీనివాస్ గౌడ్



మేడిపల్లి, మండలం రిపోర్టర్– (శుభోదయం న్యూస్):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లో ఎన్ఐఎన్ కాలనీ రోడ్ నెంబర్ 9 లో డివిజన్ కార్పొరేటర్ బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీలో వివిధ కాలనీల మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన విజేతలకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, ఎన్ఐఎన్ కాలనీ సంక్షేమ



సంఘం అధ్యక్షులు మేకల శ్రీనివాస్ గౌడ్ లు బహుమతులు అందజేయడం జరిగింది.మొదటి బహుమతి మేకల ప్రవళిక, రెండవ బహుమతి వాకిటి మీన, మూడవ బహుమతి దియా, బహుమతి భాను, కీర్తన లు గెలుపోందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నంగునూరు నాగరాజ్, కోశాధికారి ఎలుగు సురేష్, సహకోశాధికారి గుండు శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమాస మధు గౌడ్, కార్యవర్గ సభ్యులు షేక్ ముస్తాక్ అహ్మద్, వాకిటి సంజీవరెడ్డి, రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, గౌస్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యచరణ ప్రణాళిక సమీక్ష – సమావేశంలో పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్








రామగుండం మండలం రిపోర్టర్–తిరుపతి,(శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల ప్రకారంగా ఈ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతు భరోసా ఇందిరమ్మఆత్మీయభరోసా,కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇడ్లు మొదలగు పథకాల అమలు ప్రణాళిక సమీక్ష సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ఴ% రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గౌరవ నీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రైతు భరోసా, ఇందిరమ్మఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు మంజూరు మొదలు ప్రజా ఆకర్షణీయమైన పథకాలు పెద్దపల్లి జిల్లా పరిధిలోపెద్దపల్లి,మంథని,రామగుండం నియోజకవర్గాలలో ఎలాంటి లోటుపాట్లు కు తావులేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఫలాలు పొందే విధంగా గౌరవ ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సూచనలతో పెద్దపల్లి జిల్లాలో ఈ సంక్షేమ పథకాలు అమలు చేపట్టబోతున్నాం అని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారులు హర్కరవేణుగోపాలరావు, ఉమ్మడి జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం సమావేశం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు అడివప్ప అధ్యక్షతన వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో వీరశైవ సమాజం సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి వివిధ మండలాల నుండి శ్రీ మెంట్ గుజ్జుల భద్రప్ప భువనగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ ఆకుల కోటేశ్వర్,మోటకొండూరు మండల అధ్యక్షులు శ్రీ సంగీతం నాగభూషణం సంగీతం చంద్రమౌళి గౌరవ అధ్యక్షులు కార్యదర్శులు,హాజరైనారు వీరి సమక్షంలో వలిగొండ మండలము వీరశైవ సమాజం మండల కార్యవర్గం ఎంపిక జరిగినది,ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగాశివశ్రీ టేకు అశోక్,అధ్యక్షులుగా శివశ్రీ పొట్టి పెల్లి ఈశ్వరయ్య,ఉపాధ్యక్షులుగా శివశ్రీ మూల ఆనందం,శివశ్రీ పొట్టిపెల్లి వీరప్ప,శివశ్రీ పొట్టిపెల్లి బుచ్చప్ప,శివశ్రీ టేకు ఉపేందర్ మండల ప్రధాన కార్యదర్శి శివ శ్రీ టేకు సోమశేఖర్ సహాయకార్యదర్శులుగా శివ శ్రీ మూల భాస్కర్,శివశ్రీ నువ్వుల శేఖర్,శివశ్రీ పొట్టి పెల్లి ప్రశాంత్,శివ శ్రీ పొట్టి పెల్లి చంద్రబాబు, మండల కోశాధికారిగా శ్రీ పల్లం శ్రీశైలం,మీడియా అండ్ లీగల్ శివ శ్రీ పొట్టి పెల్లి ప్రవీణ్ కుమార్,కార్యనిర్వహణ కమిటీకి శ్రీ పొట్టిపెల్లి చంద్రప్ప,శివశ్రీ మూల శివకుమార్,శివశ్రీ హరి ప్రసాద్,శివశ్రీ నువ్వుల సందీప్,శివశ్రీ ఉమ్మెత్తల మహేష్, ఎన్నికయ్యారు.అదేవిదంగా వలిగొండ మండలం నుండి జిల్లా కమిటీకి పొట్టిపెల్లి ప్రశాంత్,పల్లం శ్రీశైలం ఉమ్మెత్తల మహేష్, మూల రాజు,అక్క మహాదేవి మహిళా మండలి అధ్యక్షులుగా శ్రీమతి పొట్టి పెల్లి ధనమ్మ,పొట్టి పెల్లి లలిత,పొట్టి పెల్లి సరిత,పొట్టి పెల్లి స్వప్నఉమ్మెత్తలస్రవంతిటేకువాణి,నువ్వుల శారద,పల్లం సునీత ఎన్నికవ్వగా,ఈ కార్యవర్గానికి జిల్లా కమిటీ ద్వారా సన్మాన కార్యక్రమంచేయడమైనది రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ కార్యవర్గానికి,శుభాకాంక్షలుతెలియజేయుడంజరిగింది.కార్యవర్గం సభ్యులందరూ వీరశైవ సమాజం అభివృద్ధి కోసం మండలానికి జిల్లాకి రాష్ట్రానికీ మా వంతు సహాయ సహకారాలు అందించి మేము జిల్లాలో గౌరవంగా మా మండలాన్ని నిలుపుతామని తెలియజేశారు.

## శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామికి శత కలిశాభిషేకం





వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీగోదాదేవి సన్నిధిలో అష్టోత్తర శత కలశాభిషేకం అనగా 108 కలశాలతో సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి ఘనంగా మంగళ స్నానాలు సమర్పించి,కల్యాణానికి ముస్తాబు చేసి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్,కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్త,బండి రవి,అర్చకులు సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం తో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు



మోత్కూర్, మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో భారత యువతలో చైతన్యాన్ని రాగిల్చి.సనాత ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసి దేశ ఔన్నత్యాన్ని చాటిన శ్రీ స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసుదన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుంటి సతీష్ మచ్చగిరి.గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లింగంపెట్ ఎస్ఐ ని సన్మానించిన మాదిగ పోరాట సమితి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):– లింగంపేట మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా విచ్చేసినటువంటి ఎసై సుధాకర్ ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లింగంపేట్ మండల అధ్యక్షుడు నెల్లూరి గంగారాం మాదిగ, మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ద్యామని భూపతి మాదిగ, బాలయ్య, లేగ్గేల రాజు, మాసాని సాయిలు, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మూసాపేట్ డివిజన్లో పి జె ఆర్ జయంతి వేడుకలు..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్):పీజేఆర్ ఫౌండేషన్ కూకట్ ప ల్లి నియోజకవర్గం అధ్యక్షులు కర్కనాగరాజ్ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ కార్మిక శాఖ మంత్రి పి.జనార్ధనరెడ్డి గారి 77వ జన్మదినోత్సవాన్ని మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య గారు విచ్చేసి పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు పీజేఆర్ చేసిన సేవలను




నెమరేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల నేత గా కార్మికుల పక్షపాతి గా స్వపక్షామైన విపక్షామైన నిరంతరం ప్రభుత్వాలతో పోరాటం చేసిన గొప్ప నేతగా చరిత్ర లో నిలిచారని వారు పేర్కొన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారానికై తనవంతు కృషి చేసారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క స్వామి,బీజేపీ సీనియర్ నాయకులు కర్క డాకయ్య, బి.ఆర్.యస్ పార్టీ సీనియర్ నాయకులు జెల్లా రాము,కర్క శివశంకర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు రాచమళ్ళశేఖర్ గౌడ్, పాతపల్లి సాయి,శ్రీకాంత్ యాదవ్,శ్రీనివాస్, పెరుమాండ్ల గోపాల్, శివ,పెరుమాండ్ల నర్సింగ్, బొమ్మర్ది దశరథ్,కర్కమహేష్,రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్ర ప్రజలకి సంక్రాంతి శుభాకాంక్షలు : ఎంపీ రవిచంద్ర



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సంక్రాంతి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులు,దేశంలోని వివిధ రాష్ట్రాలు,విదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేటప్పుడు,పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర యువతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు తెలుగు వారందరిని కోరారు.

## ఎన్నికల లిటరసీ క్లబ్ ద్వారా ఆన్‌లైన్‌లో జాతీయ యువజన దినోత్సవం




హైదరాబాద్, శుభోదయం న్యూస్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం 2025ని జరుపుకోవడానికి సి బి ఐ టి యొక్క ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆన్‌లైన్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ ఈవెంట్ యువ మనస్సులను ప్రేరేపించడం మరియు శక్తివంతం చేయడం, దేశ నిర్మాణంలో వారి కీలక పాత్రను నొక్కి చెప్పడం మరియు ఎన్నికల అవగాహనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం అనే అంశంపై క్విజ్‌లు, డిబేట్లు మరియు ఇంటరాక్టివ్ చర్చలు వంటి ఆకర్షణీయమైన జరిగాయి. ఈ క్లబ్ యొక్క కన్వీనర్ మరియు సి బి ఐ టి ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ ప్రసంగిస్తూ స్వామి వివేకానంద దృష్టిని మరియు సమకాలీన సమాజానికి దాని ఔచిత్యాన్ని గురించి చెప్పారు , దేశానికి చురుకైన సహకారాన్ని అందించడానికి విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మనోజ్ఞ, హర్షిత్, సౌమ్య, విశ్రుత నదియా.భరత్, శరణ్, సోనాలి, పావని, ఈశ్వర్య, హేమంత్ మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకులు గాలిపేల్లి కుమార్ కి వివేకానంద విశిష్ట సేవ పురస్కారం అందజేత..

### విశిష్ట సేవా పురస్కారం-2024 అందుకున్న గాలిపేల్లి కుమార్



(శుభోదయం న్యూస్ ):స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించకునీ గాలిపేల్లి కుమార్కి సేవ పురస్కారం దక్కింది. రక్త దానం తో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బొమ్మకల్ గ్రామం కరీంనగర్ జిల్లాకు చెందిన గాలిపేల్లి కుమార్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ గత 12 సంవత్సరలుగా 2008 వ సంవత్సరం నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్నాడు. అందులో ముఖ్యంగా రక్తదానం చేయడం తలసేమియా వ్యాధితోబాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అన్నదాన కార్యక్రమాలు అవయవదానం ప్లాస్మాదానం నేత్రదానం గ్రామీణ ప్రాంత విద్య అభివృద్ధి కోసం కృషి చేయడం స్వచ్ఛ భారత్ హరితహారం వరద బాధితులకు సహాయం చేయడం మూఢనమ్మకాల పై వివిధ అంశాలపై విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. వృద్ధాశ్రమాలకు క్రీడాకారులకు వివిధ అత్యవసరమైన సమయంలో ఉన్నవారికి ఆర్థికంగా సహాయం చేయడం కరోనా ( కోవిడ్ -19 ) విపత్కరమైన సమయంలో కరోనా బాధితులకు, ఆక్సిజన్ సిలిండర్ లు ప్లాస్మాదానం నిత్యవసర వస్తువులు మెడిసిన్స్ మాస్కులుకరోనా ( కోవిడ్ %-%19 ) వ్యాధి సమయంలో కరోనా ( కోవిడ్ -19 ) రాకుండా అవగాహన కార్యక్రమంలో నిర్వహించినందుకు ఇలా 12 సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను సామాజిక సేవలను గుర్తించి వివేకానంద యువజన సమితి వారు, కరీంనగర్ మేయర్ సునీల్ రావు మరియు చల్ల హరి శంకర్ గార్ల చేతుల మీదుగా విశిష్ట సేవ అవార్డు 2025 ను అందుకోవడం జరిగింది. కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న నా యొక్క రక్త దాతలు కరీంనగర్ జిల్లా ప్రజానీకానికి పాత్రికేయులకు రక్తదాతలకు నా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు సాంప్రదాయానికి ప్రతీకాలు అని, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో మండలంలోని జీవదాన్ హైస్కూల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయాలను గౌరవిస్తూ అందమైన ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించారన్నారు. తెలుగు సంస్కృతిని ఉట్టిపడేలా భోగి మంటలు, గొబ్బెమ్మలు, హరిదాసు, పలు అందమైన చిత్రాలు వంటి రంగవల్లులు తీర్చిదిద్దారన్నారు. మహిళలు, విద్యార్థినీలు ఆకర్షణీయంగా సందేశాత్మకమైన ముగ్గులు వేసి తమ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. కురుమ సాయిబాబా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందని కొనియాడారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ, ఈ ముగ్గుల పోటీలకు ఎల్లారెడ్డి పట్టణంతోపాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేసి రంగులను సాంస్కృతి సాంప్రదాయాలను



పాటిస్తూ ముగ్గుల పట్ల మక్కువ చూపుతున్న మహిళలకు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో ముగ్గుల పోటీలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మహిళలకు ఉత్సాహ పరిచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సహకారాన్ని అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ పోటీలో మొదటి బహుమతి నవనీత, రెండవ బహుమతి మౌనిక, మూడవ బహుమతి అక్షయ, నాలుగవ బహుమతి స్వప్న, ఐదవ బహుమతి మౌనికలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కార్యక్రమానికివిచ్చేసినటువంటి ప్రముఖులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత, మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరుణ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, నాగేష్, నాయకులు విద్యాసాగర్, గోవింద్, నాగం శ్రీనివాస్, సిద్ధు,గణేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




మోత్కూరు, మండల రిపోర్టర్పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోజాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యాదాద్రి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ మోత్కూర్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మందుల సామేలు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కవిత లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రామచంద్ర గౌడ్, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, ఐలుమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



మోత్కూరు మండల రిపోర్టర్ పబ్బు ప్రవీణ్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లామోత్కూర్ మండలం దత్తప్పగూడెంలో గ్రామీణ కబడ్డీ క్రీడలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్ద పీట వేస్తోందని గ్రామాలలోని క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.

## భవానిపేట గ్రామంలో పాదయాత్ర,పల్లెనిద్ర కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- లింగంపేట మండలంలోని భవానిపేట గ్రామంలో స్థానిక శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాల మేరకు లింగంపేట్ మండలం భవానీపేట గ్రామంలో పాదయాత్ర,పల్లెనిద్ర కార్యక్రమం మండల కమిటీ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడప గడప ప్రచారం చేశారు.ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు మరియు రైతు భరోసా, రైతు రుణమాఫీ, పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే విధంగా భవానిపేట గ్రామంలో సాయంత్రం 6 గంటలకు పాదయాత్ర చేశారు.అనంతరం గడపగడపకు ప్రచారం తో పాటు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కోఆర్డినేషన్ కమిటీ, గ్రామ కమిటీ కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సిరి నవ్వుల సంక్రాంతికి గ్రామాలన్నీ ముస్తాబు... జ్ఞాపకాల పండుగ మన సంక్రాంతి..

డుంబ్రిగుడ.:అన్ని తరాలకు చెరగని జ్ఞాపకం మిగిల్చే పండుగ మన సంక్రాంతి వచ్చేసింది. సిరి నవ్వుల సంక్రాంతికి మన్యంలో ఉన్న గ్రామాలన్నీ ముస్తాబవుతున్నాయి. స్వాగతం పలికే రంగురంగుల ముగ్గులు, పిల్లల కేరింతలు, కొత్త అల్లుళ్ల సందడి, హరిదాసులు, ఆట పోటీలతో నెలకొన్న కోలాహాలన్నీ చూసి గ్రామాలన్నీ మురిసిపోతాయి. ప్రధానంగా మన్య ప్రాంతంలో ప్రతి గ్రామంలో వెలుగులు తెచ్చే పండుగ సంక్రాంతి పండుగను అందరికి విధేయతమే. ప్రధానంగా గిరిజన ప్రాంతంలో పూర్వికుల నాటి పండుగను ఇప్పటివరకు గిరిజనులు ఆచారాలు పాటిస్తూ ఘనంగా వారం రోజులపాటు కుటుంబ సభ్యులతో జరుపుకుంటారు. గిరిజన ప్రాంతంలో ఈ సంక్రాంతి పండుగను ప్రతి గ్రామంలో అనేక ఆచారాలతో దింసా నృత్యాలతో ఎంతో ఆనందంగా ఘనంగా జరుపుకునే పండుగ ఈ సంక్రాంతి పండుగ అని చెప్పక తప్పదం లేదు. ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పూర్వికులు ఆచారం ప్రకారం పాడిపంటలు కాపాడేందుకు ప్రతి ఇంటి గోమాతలకు, ఆవులకు మెడలో చోళపిండిని రాగి ముద్దల కలిపి మెడలో కట్టి పూజిస్తారు. ప్రతి ఒక్కరూ అడవికి వెళ్లి అడ్డపిక్కలను సేకరించి కాల్చి కుటుంబ సభ్యులంతా భుజిస్తారు. ప్రతి గ్రామంలో ఈ సంక్రాంతి పండుగను కోలాహాలంగా ఎంతో ఆనందంగా దింస నృత్యాలతో, ప్రతి వారపు సంతలో ఏజెన్సీ సంప్రదాయంగా శోబోరి నాటకాలు వేస్తూ వింత వింత వేషధారణలతో వారపు సంతల్లో చందాలు వసలు చేస్తూ ఆయా గ్రామాల్లో దింస నృత్యాలను ప్రదర్శిస్తారు. ఏదేమైనాప్పటికీ పూర్వజ్ఞాపకాలను గుర్తు చేసే పండుగ మన సంక్రాంతి పండుగ.

## కారంపూడిలో బాలయ్య అభిమానుల సందడి

(కారంపూడి (:నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ చిత్రం ఆదివారం విడుదల సందర్భంగా కారంపూడి పట్టణంలోని పల్నాడు ఐమాక్స్ థియేటర్ వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే ఉదయం 4 గంటల బెనిఫిట్ షో ప్రదర్శించిన నేపథ్యంలో బాలకృష్ణ అభిమానులు థియేటర్ కు క్యూ కట్టారు. అనంతరం సినిమా హాల్ వద్ద బాలకృష్ణ అభిమానులు కేక్ కటింగ్ చేశారు. టాపాసులు పేలుస్తూ అభిమానులు కేరింతలు కొట్టారు. సినిమా హాల్ వద్ద జై బాలయ్య, జై బాలయ్య అంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ ,బాణావత్ .బాలు నాయక్, బొల్లినేని కోటేశ్వరావు, ఎస్.పీ .ఆర్ కృష్ణ, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు , సినిమా హాల్ బాబు కాసుల శంకర్, కిలారి పవన్, బొల్లినేని హరికృష్ణ, శివ బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు సనాతన ధర్మమే ఆయపట్టు..... రాధ మనోహర్ దాస్ స్వామిజీ

రావికమతం: మానవాళి మనుగడకు సనాతన ధర్మమే ఆయువు పట్టుని హిందూ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాధ మనోహర్ దాస్ స్వామిజీ పేర్కొన్నారు. రావికమతం మండలం ఆర్.కొత్తూరు లో ఆదివారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ మేలుకోలుపు బృందాల మహా సమ్మేళనం, స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలు అత్యంత వేడుకగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హిందూ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాధా మనోహర్ దాస్ స్వామి జీ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు. స్వామి వివేకానంద ఆశించినట్లు గా యువత దేశభక్తి, దైవభక్తి అందిపుచ్చుకోవాలని సూచించారు. భారతీయ సంస్కృతి ,అధ్యాత్మిక చింతన ,సనాతన ధర్మం, దేవాలయాల విశిష్టత వంటి వాటిపై పెద్దలు పిల్లలు కు చిన్నప్పటి నుంచే తెలియజేయాలని చెప్పారు. హైందవ ధర్మాన్ని వ్యాప్తి చేసి యువత కు స్ఫూర్తి దాత గా నిలిచిన వివేకానందుడి జన్మదినం జనవరి12న కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందని చెప్పారు. మేలుకోలుపు భజన బృందాల మహా సమ్మేళనానికి రావికమతం ,బుచ్చయ్య పేట మండలాల్లో 60భజన బృందాలు ,హిందూ బందువులు, భక్తులు సుమారు గా 6వేల మందికి పైగా తరలివచ్చారు.హరినామ సంకీర్తనలు, జై శ్రీ రామ్ ,గోవింద నామస్మరణం తో అత్యంత కోలహాల వాతావరణం లో మేలుకోలుపు మహా సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి విష్ణు ,ఆర్ఎస్ఎస్ ,విశ్వ హిందూ పరిషత్, భజరంగభళి ,దుర్గా వాహిని విభాగాలు కు చెందిన నాయకులు ,కార్యకర్తలు, మహిళలు ,యువకులు పోల్గోన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మేలుకోలుపు బృందాల గురువులు ను ఘనంగా సన్మానించారు. తదనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిందూ భక్తులకు ,మేలుకోలుపు బృందాల సభ్యులు కు ఆర్.కొత్తూరు గ్రామ పెద్దలు ,యువకులు,మహిళలు పూల వర్షం తో ఆహ్వానించి వారికి ఏటువంటి ఇబ్బందులు కలగకుండా తగ్గని ఏర్పాట్లు చేశారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

వాజేడు ప్రతినిధి ములుగు ఎస్ పి పి శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఏఎస్పి శ్రీ శివమ్ ఉపాధ్యాయ ఐపీస్ పర్యవేక్షణలో వెంకటాపురం సిఐ బండారి కుమార్ సూచనలు మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని పేరూరు ఎస్సై జి. కృష్ణ ప్రసాద్ పేరూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో గ్రామస్థులతో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు నిర్వహించడమైనది ఈ సందర్భంగా పేరూరు ఎస్సై జి కృష్ణ ప్రసాద్ గ్రామం లోని ప్రజలతో మాట్లాడి వారికి రోడ్డు ప్రయాణాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, హెల్మెట్ పెట్టుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ ఓవర్ లోడ్ వలన జరిగే ప్రమాదాలగురించి కూలంకుషంగా వివరించడం జరిగింది. అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ, డయల్ 100నెంబర్ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగినది, గ్రామస్థులతో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి వాహనాలు నడిపినవారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై జి కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలు తెలిపారు

## గాలిపటాలు ఎగురవేసేటప్పుడు చిన్నారులు అప్రమత్తంగా ఉండాలి

### విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫర్మర్స్ కు దూరంగా ఎగురవేయాలి. విద్యుత్ శాఖ ఎస్ ఇ వి.విజయన్.

నెల్లూరు :ప్రతినిధి సంక్రాంతి పండుగల సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో చిన్నారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ వి.విజయన్ తగు జాగ్రత్తలు సూచించారు. నగరంలోని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాతి వినియోగదారులకు, రైతులకు, అధికారులకు మరియు సిబ్బంది జీవితాలలో కొత్త వెలుగులు, మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలన్నారు.పండుగల వేళ నిరంతర, మెరుగైన విద్యుత్ సరఫరా ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విద్యుత్తు లైన్లు, ట్రాన్స్ఫార్మర్లకు సమీపంలో గాలిపటాలు(పతంగులు )ఎగురువేసేటప్పుడు పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్ సూచించారు.సంక్రాంతి సందడివేళ హుషారుతో ఉరకలు వేసే చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తుంటారని ,ఈ క్రమంలో సమీపంలోని విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లకు తగిలి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ఖాళీ ప్రదేశాలలో గాలిపటాలు ఎగురువేయడం శ్రేయస్కరమన్నారు. ముఖ్యంగా ఎత్తైన భవంతులు పై నుంచి గాలిపటాలు ఎగురువేసే సమయాల్లో సైతం సమీపంలోని విద్యుత్ వైర్లకు, ట్రాన్స్ఫార్మర్ లకు తగిలి ప్రమాదాలకు తావిచ్చే అవకాశం ఉన్నందున పిల్లలు తాలూకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఒక క్షణం ఆలోచించాలని తెలిపారు.అప్రమత్తంతో కూడిన ముందస్తు జాగ్రత్తలతో పిల్లలకు రక్షణగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదరహిత విద్యుత్ సేవలతో వినియోగదారులకు సౌలభ్యకర వాతావరణాన్ని అందించడంలో ప్రజలు తగిన తోడ్పాటుతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగులు వినియోగదారులు, రైతులు, విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని మరియు మంచి ఆరోగ్యాన్ని, అష్టైశ్వర్యాలను , సుఖసంతోషాలను ఇవ్వాలని ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలు కుటుంబం అంత ఒకే చోట కలిసి జరుపుకునే పండుగ వేళ విద్యుత్ సరఫరాలో ఎటువంటి చిన్న అంతరాయం లేకుండా నిరంతర మెరుగైన విద్యుత్ ను అందించమని

## ప్రధాని రేసు నుండి తప్పుకుంటున్నా : అనితా ఆనంద్



ఒట్టావా : కెనడా ప్రధాని రేసు నుండి తప్పుకుంటున్నట్లు అనితా ఆనంద్ ప్రకటించారు. తాను లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా తదుపరి నాయకుడి రేసు నుండి వైదొలుగుతున్నానని ఆదివారం ఆమె ఓ లేఖలో ప్రకటించారు. ఒక్విల్లే పార్లమెంటు ఎంపిగా తిరిగి ఎన్నికవ్వాలని కోరుకోవడం లేదని పేర్కొన్నారు. తదుపరి ఎన్నికల వరకు పబ్లిక్ ఆఫీస్ హోల్డర్‌గా తన బాధ్యతలను నిర్వర్తిస్తానని ఆ లేఖలో ప్రకటించారు. దేశానికి, సమాజానికి అనేక రూపాల్లో సేవ చేయవచ్చు. తమ లిబరల్ పార్టీ కోసం, ఒక్విల్లే కోసం, అన్నిటికంటే కెనడా కోసం తాను ఇక్కడ ఉంటానని సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యురాలిగా లిబరల్ టీమ్‌లోకి తనను స్వాగతించినందుకు, కీలకమైన కేబినెట్ పోర్ట్‌ఫోలియోలను అప్పగించినందుకు ప్రధాని ట్రూడోకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కెనడా హౌస్ ఆఫ్ కామన్స్‌లో, తమకు ప్రాతినిథ్యం వహించడానికి తనను ఎంపిక చేసినందుకు ఒక్విల్లే ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అధికార లిబరల్ పార్టీ కొత్త నేతను ఎన్నుకున్న తర్వాత కెనడా ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో ప్రధాని రేసులో అనితా ఆనంద్ పేరు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె కెనడా రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించిన అతిషి




ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఖర్చు కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి, సీనియర్ ఆప్ నాయకురాలు అతిషి క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని ప్రారంభించారు. "ఈ రోజు నేను కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల ప్రచారం కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నాను. ఎన్నికల్లో పోరాడటానికి నాకు అవసరమైన ?40 లక్షలు, ఢిల్లీ ప్రజలు, దేశవ్యాప్తంగా ఉన్న వారందరూ నాకు మద్దతు ఇవ్వాలని నేను అభ్యర్థిస్తున్నాను. మీ మద్దతుతో, నేను కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తాను" అని ఆమె విలేకరుల సమావేశంలో అన్నారు. తాము పెద్ద ప్రైవేట్ పాఠశాలల నుండి డబ్బు తీసుకొని ఉంటే ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయలేకపోయేవాళ్లమని, తాము ప్రైవేట్ కంపెనీల నుండి డబ్బు తీసుకొని ఉంటే ఢిల్లీ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయలేకపోయేవాళ్లమని ఆమె అన్నారు.

## ఇదేనా రైతురాజ్యం: హరీష్‌రావు

సిద్దిపేట జిల్లా: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మరోసారి ధ్వజమెత్తారు. రైతులకు అది చేస్తా.. ఇది చేస్తాం అని రైతులను ముంచాడన్నారు. ఆదివారం సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీష్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ' తెలంగాణ సీఎం రేవంత్.. రైతులను ముంచుండు, మోసం చేసిండు, ఇదే విషయంలో కాంగ్రెస్ నాయకుల్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన హామీని కూడా నిలబెట్టుకోలేదు.. చర్చకు సిద్ధం.ఎకరాకు రూ. 9 వేలు ఎగబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎకరానికి రూ. 15 వేలు ఇచ్చే వరకూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నిలదీయండి. రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని చెప్పి.. కౌలు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదు. గొంతు మూగబోయింది. ఇదేనా రైతు రాజ్యం.. కౌలు రైతు రైతుబంధు ఎగబెట్టినందకుకు పాలాభిషేకం చేయాలా?, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలి. ఎన్నికలు అప్పుడు మాటలు కోటలు దాటాయి.. ఇప్పుడు కోతలు పెడుతున్నారు. ఒక ఎకరం భూమి ఉన్నా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి. వారికి రూ. 12వేలు ఇవ్వాలి. ఐదు గంటలు ఉంటే వ్యవసాయ కూలీలకు ఇచ్చే పథకం వర్తించక నష్టపోతున్నారు. ఇదేమీ పథకం. మెడకాయ మీద తలకాయ ఉన్నవాడు ఇలా చేస్తాడా, మట్టి పనికి పోయే ఒక కోటి మందికి వ్యవసాయ కూలీ పథకం ఇవ్వాలి. చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. రేవంత్‌రెడ్డి రుణమాఫీ అయిపోయిందని సంకలు గుద్దుకుంటున్నారు. దీనికి సమాధానం చెప్పాలి. కనపడ్డ దేవుళ్ల మీద ఒట్టు పెడితివి. లక్ష రుణమాఫీ ఉన్న రైతులకు కూడా కాలేదు. నారాయణ ఖేడ్ రైతు భీముని అంజయ్య రుణమాఫీ కాలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రేవంత్‌రెడ్డిని అడిగితే గూండాలను నా ఇంటికి మీదకి పంపుతాడు. పంటల బీమా పథకం అటకెక్కింది. రూ. 15 వేల కోట్లు ఇంకా రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఏ ముఖం పెట్టుకుని పాలాభిషేకం చేయమంటారు' అని ప్రశ్నించారు హరీష్.

అందుకే ఈ దాడులు..

అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. అన్ని రంగాల్లో ప్రజలు దృష్టి మరల్చడానికి నా కార్యాలయం మీద, కేటీఆర్, అల్లు అర్జున్ మీద దాడులు చేస్తోంది. రేవంత్‌రెడ్డి హింస రాజకీయాలను ప్రోత్సహిస్తోంది. శాంతి భద్రతల సమస్యను రేవంత్‌రెడ్డి సృష్టిస్తున్నారు. శాంతి భద్రతల సమస్యను రేవంత్ సృష్టిస్తున్నారు' అని విమర్శించారు.

# మల్లన్నకే ప్రత్యేకం 'బండారి'

### నిర్వికార నిరహంకారుడు ఐనవోలు మల్లికార్జునుడు
### శతాబ్దాల సంప్రదాయం.. ఘనమైన చరిత్ర
### జనపదుల సంస్కృతే మల్లన్న ఆచారం
### పరంపరానుగతంగా కాపాడుకుంటున్న భక్తులు

ఐనవోలు: కాకతీయుల రాజధాని ఓరుగల్లులో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. రెండేళ్లకోసారి సమ్మక్క, సారలమ్మ జాతర, ఏటా సంక్రాంతి నుంచి ఉగాది వరకు మల్లన్న జాతరలు వైభవంగా జరుగుతాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మల్లన్న జాతరలు 13 ప్రదేశాల్లో జరుగుతాయి. ఐనవోలు మండల కేంద్రంలో జరిగే మల్లన్న జాతరకు విశిష్టత ఉంది. ఇక్కడి ఆలయం పురాతనమైనదే కాకుండా చారిత్రకంగా ప్రత్యేకతను నిలుపుకొంది. జాతర సందర్భంగా ఆలయంలో భక్తులు సమర్పించే బోనాలు, మొక్కుబడులు, ఒగ్గు పూజారులు వేసే పట్నాలు, అర్చకులు చేసే పూజలు.. భక్తుల నమ్మక వ్యవస్థ గత సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. మల్లన్న దేవుని మీద, ఆలయ చరిత్రపై ఉన్న మౌఖిక కథనాలు ప్రత్యేకత చాటుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐనవోలు గ్రామం వర్ధన్నపేట మండల పరిధిలో ఉండేది. జిల్లా, మండలాల పునర్విభజనలో బాగంగా ఐనవోలును నూతన మండలంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది హనుమకొండ జిల్లా పరిధిలో ఉంది. వరంగల్ బస్టాండ్ నుంచి 16 కిలోమీటర్ల దూరంలో ఆలయం ఉంది. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక తదితర ప్రాంతాలు, విదేశాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. భక్తులు బోనం, పట్నం, వరం పట్టడం తదితర మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఆది, బుధవారాలు మల్లన్నకు ప్రీతికరమని పండితులు చెబుతారు. కాగా, మకర సంక్రాంతి నుంచి ఉగాది వరకు జాతర జరుగుతుంది. ఆది, బుధవారాలు ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. మిగిలిన రోజుల్లో సైతం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. జనవరి 12 నుంచి మార్చి 30 వరకు సంక్రాంతి జాతర, బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

### పట్నం మల్లన్నకే ప్రత్యేకం

శైవ ఆగమం ప్రకారం ఆలయంలో తమ్మల్ల, బ్రాహ్మణులు పూజలు నిర్వహిస్తున్నారు. పూర్వాచారం ప్రకారం స్వామి వారి మేలుకొలుపు ఒగ్గు పూజారులతోనే ప్రారంభమవుతుంది. పవళింపు సేవలు సైతం వీరితోనే ముగుస్తాయి. మల్లన్న ఆలయంలో ఒగ్గు పూజారులకు విశిష్ట స్థానం ఉంది. కర్ణాటకలో పుట్టిన ఖండేలు రాయుడు కర్ణాటక నుంచి మహారాష్ట్ర వరకు పరిపాలించాడని, ఆయన ఇద్దరి భార్యల్లో బలిజ మేడలమ్మ కర్ణాటక ప్రాంత వాసి కాగా, గొల్లకేతమ్మ మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ వాసిగా చెబుతారు. వీరే మల్లన్న క్షేత్రంలో ఉన్నట్లు ప్రజల భావనగా ఉంది. అందుకే గొల్ల, కురుమ, బలిజలకు ప్రాధాన్యం ఏర్పడింది. వీరే ఒగ్గు కథలు, పట్నాలు వేస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

శివసత్తుల విన్యాసాలు

జాతరలో ఆద్యంతం శివసత్తుల పూనకాలే కనిపిస్తాయి. శివసతులనే శివసత్తులుగా పిలుస్తున్నారు. శివునికి నాట్యమంటే ఇష్టం. స్త్రీలు శివుడిని కల్యాణం చేసుకునే సంప్రదాయం ఉంది. ఇక్కడ



మహిళలు బోనం ఎత్తుకుని నృత్యాలతో పూనకాలు చేస్తుంటారు. పురుషులు కూడా మహిళల వేషధారణలో నృత్యం చేస్తూ తన్మయత్వం పొందడం గమనార్హం.

### వరం పట్టడం.. టెంకాయ బంధనం

శివుడి వాహనం నంది. కోరికలు తీరితే భక్తులు కోడె(నంది)ను కడతారు. ఆలయం వెనుక భాగంలో వరం పడతారు. సంతానం కోసం టెంకాయ బంధనం, తొట్టెను కడతారు. ఎలాంటి దుష్టశక్తులు పట్టి పీడించకూడదని స్వామి వారికి మొక్కుకుంటారు. కొబ్బరికాయ, పసుపు, కుంకుమ, జాకెట్ ముక్కతో ముడుపు కడతారు. కోరికలు తీరిన తర్వాత ముడుపులు విప్పి మొక్కులు చెల్లిస్తారు.

### ఒడి బియ్యం.. శావలు

పసుపు, నూనెతో కలిపిన బియ్యమే ఒడి బియ్యం. పోక, కర్జూర, గొల్లకేతమ్మ, బలిజమేడలమ్మ అమ్మవార్లకు చీరలు, గాజులు, జాకెట్ ముక్కలను, స్వామి వారికి దోతి, కండువాను సమర్పిస్తూ ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకుంటారు. గండాలు తీరితే గండ దీపం పెడుతారు. తలపై దీపం పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. కొంతమంది కోరికలు తీరితే స్వామి వారికి శావ తీస్తారు. స్వామి వారి బేల విగ్రహాలు రథంలో ఉండగా భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణగా తిప్పడాన్నే శావ తీయడం అంటారు. కొంతమంది భక్తులు తలనీలాలు సమర్పిస్తారు.

### పుట్టమట్టికి ప్రాధాన్యం

స్వామి వారు పుట్టమట్టి రూపంలోనే మొదట కొలువయ్యాడని ఇక్కడి గొల్ల, కురుమలు, యాదవుల నమ్మకం. దీంతో మల్లన్నను ఇలవేల్పుగా భావించే గొల్ల, కురుమలు జాతరకు ముందు తమ ఇళ్లలో పుట్టమట్టితో మల్లన్న గద్దెలు నిర్మించుకుంటారు. రోజూ రాత్రి గద్దెలకు ప్రత్యేక పూజలు చేస్తారు. జాతర జరిగే రోజులు మధ్యం, మాంసాహారం ముట్టకుండా స్వామివారి దర్శనం చేసుకుంటారు. బండారి రాసుకున్న భక్తులు కాకతీయుల నృత్య మండపంలో కొరడాల మధ్య నాట్యం చేయడం జాతరలో ప్రత్యేకం.

### పట్నంలో రకాలు

పట్నంలో ప్రధానంగా చెలక పట్నం, నజరు పట్నం ఉంటాయి. పెద్దపట్నం మాత్రం మహాశివరాత్రి నాడు నిర్వహిస్తారు. చెలకపట్నం అంటే.. భక్తులు ఆలయ ప్రాంగణంలో విడిది చేసే ప్రాంతంలో వేసేది. నజరు పట్నం స్వామి వారి ఎదురుగా ప్రతినెల మాస శివరాత్రి రోజు వేస్తారు. పట్నాలు మూడు రకాలుగా ఉన్నప్పటికీ.. చేయించుకునే వారి పూర్వీకులను స్తుతించడం, స్వామివారిని కీర్తించడం, కల్యాణం చేయడం ప్రధానంగా కనిపిస్తుంది. పట్నాలు వేసిన భక్తులు బోనాలు వండి స్వామి వారికి నైవేద్యం సమర్పిస్తారు.

### బోనాల సమర్పణ

కుంభాకారంలో ఉండే పాత్రల్లో బియ్యం, పాలు, బెల్లం, వంకాయ, గుమ్మడికాయ, చిక్కుడు కాయ, కాకరకాయతో పరమాన్నం వండుతారు. పచ్చి పులుసుతో కలిపి స్వామి వారికి నివేదన చేస్తారు. ఒగ్గు పూజారులు పాటల రూపంలో ఢమరుక నాధాల మధ్య దీవెనలు అందిస్తారు.

### తెల్లవార్లూ ప్రభబండ్ల ప్రదక్షిణ

ఏటా సంక్రాంతి పర్వదినం రోజు ప్రభ బండ్లు (ఎడ్ల బండ్లు) ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయడం ఆనవాయితీ. పరిసర ప్రాంతాల ప్రజలు సంక్రాంతి సమయంలో రైతులు మొదటి పంటను తీసుకున్న తర్వాత ఉత్సాహంగా తమ ఎడ్లబండ్లతో ఆలయానికి చేరుకుంటారు. మార్నేని వంశస్తులు రథాన్ని అందంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆలయానికి చేరుకుంటారు. ఆలయ తూర్పు కీర్తితోరణం నుంచి ప్రదక్షిణ ప్రారంభమవుతుంది. మిగిలిన గ్రామాల నుంచి వచ్చిన ఎడ్లబండ్లు దానిని అనుసరిస్తాయి. రాత్రి ప్రభబండ్ల ముందు భక్తులు కోలాటాలు, నృత్యాలు చేస్తూ తెల్లవారే వరకు ప్రదక్షిణ చేస్తారు.

### బండారి పసుపు విశిష్టత

తెల్లబొట్టు (విబూది) పెటు కున్న వారితో మరణం ఉండకూడదని మణిమల్లాసు రులనే రాక్షసులు బ్రహ్మ నుంచి వరం పొందారు. దీంతో ఆ రాక్షసులను సంహరించేందుకు మల్లికార్జునస్వామి పసుపు(బండారి) బొట్టు పెట్టుకుని గజ్జెలలాగు తొడిగి జాలి ముసుగు వేసుకుని కొరడా, త్రిశూలం, ఢమరుకంతో ప్రత్యక్షమై రాక్షసులను సంహరించాడని భక్తుల నమ్మకం. దీంతో ఆలయంలో బండారికి ప్రాధాన్యం ఏర్పడింది. భక్తులు బండారిని తీసుకొచ్చి.. కొంత స్వామి వారికి సమర్పించి.. కొంత వెంట తీసుకెళ్లడం ఆనవా యితీగా వస్తోంది.

# 'అనంత' అజ్ఞానం




”ఏమంటివి ఏమంటివి ! జాతి నెపమున సూత సుతునకిందు నిలువ అర్హత లేదందువా? ఇది క్షాత్ర పరీక్షయేకాని, క్షత్రియ పరీక్షకాదే! ఇది కుల పరీక్షయేనందువా! నీ తండ్రి భరద్వాజుని జననమెట్టిది? మట్టికుండలో పుట్టితివి కదా! నీది యే కులము? అస్మత్ పితామహుడు గురకుల వద్ధుడైన ఈ శాంతనవుడు శివసముద్రుల భార్యయగు గంగా గర్భమున జనియించలేదా? ఈయినదే కులము? మా వంశమునకు మూల పురుషుడయిన వశిష్టుడు దేవవేశ్యగు ఊర్వశీ పుత్రుడు కాదా? మా వంశము ఏనాడో కులహీనమైనది. కాగా నేడు కులమూ కులమూ వ్యర్థ వాదమెందుకు?” అని నిండు సభలో దుర్యోధనుడు ఆచార్యులతో చరిత్రనంత తిరగేసి నిలదీస్తాడు. కుల సమాజం కూలిపోయి అందరూ సమానంగా బతకాలని కోరుకునే ఆధునికులందరికీ 'దాన వీర శూర కర్ణ' సినిమాలోని మాటలు ఎంతో ప్రేరణగా నిలుస్తాయి. ఉత్సాహాన్నిస్తాయి. సుయోధనుడూ కర్ణుని మధ్య మైత్రీ సంబంధాన్ని ఎంతో ఉదాత్తంగా చిత్రీకరించిన సినిమా అది. ఆనాటి ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. కానీ కుల వ్యవస్థను, వాటి పీడనను కాపాడుకోవాలనుకునే మనువాదులకు, దానికండగా ఉండే మతవాదులకూ చిర్రెత్తుకు వచ్చింది. అలాంటి సినిమాలు, పాత్రలూ హిందూ మతానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఇపుడు కొత్తగా గొంతునెత్తుకుని అక్కసును వెళ్లగక్కుతున్నారు. అలాంటి ఆక్రోశమే అనంత శ్రీరాంలో మనం చూస్తాం! మొన్నీమధ్య విజయవాడ సమీపంలో ఏర్పాటు చేసిన విశ్వహిందూ పరిషత్ వారి 'హిందూ శంఖారావం' సభలో ఈ సినిమా పాటల రచయిత పాల్గొని ప్రసంగించాడు. కర్ణుడి పాత్రను, ఇతిహాస, కావ్య పురాణాల పాత్రలను వక్రీకరిస్తున్నారని, హిందువుగా నేను సహించననీ గొంతు చించుకున్నాడు. కర్ణుని పాత్రను కల్కి సినిమాలో గొప్పగా చూపించడం, హిందూమతానికి తీవ్ర అపచారంగా బాధపడిపోయాడు. 'బ్రహ్మాండ నాయకుడు' అనే తెలుగు పదాన్ని అన్యమత దేవతలకు వాడరాదని, సినిమా పరిశ్రమలో హిందూ వ్యతిరేక శక్తులున్నారని కళా సాంస్కృతిక రంగంలో వైషమ్యాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. పాత్రల వ్యక్తీకరణలను సహించబోమని వీరంగం వేశాడు. వ్యాసుడు రాసిన భారతాన్ని ఏ పొల్లు పోకుండా కవిత్రయం అనువదించిందా? ఎన్నిరకాల భారత రామాయణాలు లేవుమనకు! ఎన్ని పిట్టకథల్ని చేర్చుకోలేదు! కావ్యపాత్రలమీద, కథమీద ఎన్నోరకాల విమర్శలు వచ్చాయి. కాలానుగుణంగా వ్యాఖ్యానించుకోవడమూ ఉంది. 'రామాయణ విషవక్షంలో రంగనాయకమ్మ హేతు విరుద్ధాంశాల నెన్నింటినో ఎత్తిచూపి విమర్శ చేసారు. అవి రచనలు, కావ్యాలు, మత గ్రంథాలు కాదు. సినిమాలను కూడా మత కళ్లద్దాలతో చూడటం, సినిమాల్లో పాటలు, మాటలు ఎలా రాయాలో, రాయకూడదో నిర్దేశించే ఉన్మాదంలోకి మునిగిపోయారు ఈ అనంత అజ్ఞాని. పురాణ పాత్రలను తీసుకుని ఆధునిక పాత్రలుగా మలచటం, నేటి నీతిని, ధర్మాన్ని బోధించడం ఎంతోకాలంగా ఉంది. కళాసాహిత్యా రంగంలోకి, సినిమారంగంలోకి ఈ మతతత్వ విద్వేషాలను తెచ్చే ప్రయత్నాన్ని ఈ అజ్ఞాని ద్వారా ఆరంభించారు సంఘీయులు. దీన్ని ఉన్మాద స్థాయికి తీసుకెళ్లాడు అతను. ఇంతకీ, అనంతుడు తను పాటలు రాసి సొమ్ము చేసుకోవటానికి హిందూ మత ఆచారాలను, విశ్వాసాలను తుంగలో తొక్కి పాటలు రాసాడని ఈ విశ్వ హిందూ పరిషత్తే ఆందోళనలు చేసిందొకప్పుడు. ”దిగు దిగు దిగు నాగా, దివ్యా సుందరినాగా” అని నాగదేవత పాటను ఐటెం సాంగ్‌గా రాసిన అనంతుడే ఇప్పుడు అరచికేకలు పెడుతున్నాడు. డబ్బులకోసం బూతు పాటలు రాసి, ధర్మం కోసం ద్వేషం రెచ్చగొట్టటం అంటే ఇదే మరి! సినిమాల్లో ఎన్నో పౌరాణిక పాత్రలను ధరించి కష్ణుడంటే, రాముడంటే ఇతడేనన్న భావాన్ని కలిగించిన ఎన్టీ రామారావు ముస్లిం పాత్రలనూ పోషించి ఎన్నో ప్రశంసలందుకున్నారు. 'అందరికీ ఒక్కడే దేవుడు, కొందరికి రాముడు, కొందరికి రహీము, ఏ పేరున పిలిచినా దేవుడొక్కడే' అని పాటల్లో మత సామరస్యాన్ని, 'మానవుడే మహనీయుడు' అంటూ మానవశక్తిని ఉన్నతంగా వినిపించిన చిత్రసీమలో ఇంత విద్వేష విషాన్ని చిమ్మటం సహించరానిది. కర్ణుని గొప్పవానిగా చూపటమే హిందూ మతానికి ముప్పును తీసుకొస్తుందని, సినీ పరిశ్రమలో ఉన్న ఇతర మతస్తుల వల్ల అపచారం ఏర్పడుతుందన్న ప్రచారం అజ్ఞానికే చేతనయ్యేపని. 'భారతీయులందరూ నా సహోదరులు' అన్న మన ప్రతిజ్ఞా పాదం అర్థాన్ని రచయితకు అర్థం చేయించవలసే ఉన్నది. జాతి మత భేదాలు లేక సృజనశీలతతో నిర్మించుకున్నదే సినీ పరిశ్రమ. ఆ పరిశ్రమే శ్రీరాంనూ నిలబెట్టింది కూడా. పురాణేతిహాసాల కథలను, చిత్రాలను, పాత్రలను కుల, మతాలకతీతంగా ఆదరించి ఆస్వాదించినవాళ్లు తెలుగు ప్రజలు. ఇప్పుడు ఆ ప్రజల్లో చిచ్చురేపే విధంగా అనంతుడు ప్రసంగించడం ఆక్షేపణీయం. ఆయన ఏ ప్రయో జనాలు ఆశించి ఇందుకు పూనుకున్నాడో ప్రజలు అర్థం చేసుకుంటారు ”మతములన్నియు మాసిపోవును జ్ఞానమన్నది నిలిచి వెలుగును” అన్న గురజాడ నినాదం నిజమై నిలబడుతుంది. కళా సజనలోకి కళంకిత వాదనలు తేవడాన్ని, కల్మషాలు పులమడాన్ని కళారంగం సహించదు.




